

నూతన కార్యవర్గం సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

## వీరశైవ లింగాయత్‌భవన్ నిర్మాణానికి కృషి

**ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

సంగారెడ్డి జనవరి 5 : సంగారెడ్డిలో వీరశైవ లింగాయత్ భవన నిర్మాణానికి కృషి చేస్తానని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం సంగారెడ్డిలోని జీఆర్ ఆర్ ఫంక్షన్‌హాల్‌లో వీరశైవ లింగాయత్ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, వీరశైవ లింగాయత్ సమాజం నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

జహీరాబాద్, జనవరి 5 : అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు దవాఖానల్లో చికిత్సలు పొందిన నిరుపేదలకు సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అల్గోల్‌కు చెందిన శ్రీకాంత్‌రెడ్డికి రూ.19,500, లేఖాపూర్‌కు చెందిన పర్వీన్‌బేగానికి రూ. 60 వేలు, బూచినెల్లికి చెందిన రవి కుమార్‌కు రూ. 33వేలు, హోతికి చెందిన రామేశ్‌కు రూ. 15 వేలు కలిపి మంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ. 2 లక్షల చెక్కులను అందజేశారు. అనంతరం గొటిగార్‌పల్లికి చెందిన బీఆర్‌ఎస్ నేత, మాజీ సర్పంచ్ పెంటప్ప మాతృమూర్తి మృతి చెందిన విషయం తెలుసుకుని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, నాయకులు నారాయణ, సంజీవ్‌రెడ్డి, హీరు రాథోడ్, అమీత్ కుమార్, వహీద్, మోహన్ రెడ్డి, సురేశ్, తుకారం, మాణిక్ రెడ్డి, చంద్రకాంత్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు చుక్కరాములు

జహీరాబాద్, జనవరి 5 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు, కార్మికులను మోసం చేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ వర్గ సభ్యులు చుక్కరాములు ఆరోపించారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలోని శ్రామిక్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో సీపీఎం పాత్ర అనే అంశంపై సెమినార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కార్పొరేట్లు ఇచ్చే నిధులకు దాసోసమై వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. కోట్లాది మంది కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్‌లను, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావాడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్రాల్లో ప్రజలు, కార్మికులు, రైతుల సమస్యలను పరిష్కారం కోసం సీపీఎం పోరాటం చేస్తుందన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డిలో జరిగే 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. సీపీ ఎం ఏరియా కమిటీ కార్యదర్శి రాంచందర్, కమిటీ సభ్యులు మహిపాల్, నర్సయ్య, చం ద్రన్న, దశరథ్, వీరయ్యగౌడ్, నర్సింహులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ కుంటకు మరమ్మతులు

బొల్లారం, జనవరి 5 : జిన్నారం మండలం లక్ష్మీపతి గూడెం గ్రామంలోని బ్రాహ్మణ కుంట కట్ట మరమ్మతు పనులను ఆదివారం ప్రారంభించారు. నేషనల్ ఆగ్రో ఫౌండేషన్, ఏషియన్ పెయింట్స్ సంస్థల ఆధ్వర్యంలో కట్ట మరమ్మతు పనులను చేపట్టేందుకు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ఫౌండేషన్ ప్రతినిధులు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఆయకట్టు సాగుతో రైతన్నలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు విజయ్ కుమార్, గజేంద్ర, విష్ణు ప్రకాశ్, గ్రామస్తులు కృష్ణ, శ్రీనివాస్, అశోక్, నర్సింహులు, ఆంజనేయులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



మరమ్మతులు ప్రారంభిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులతో గ్రామస్తులు

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

కల్హేర్, జనవరి 5 : కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు మేదరి సాయిలు, ఇంద్రనగర్‌కు చెందిన సామెల్ మాతృమూర్తి మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు అలీ, కార్యకర్తలు కుమ్మరి శ్రీను, దాడే వెంకటి, శ్రీనివాస్‌గౌడ్, కర్ణం రవీందర్ రావు, కుమ్మరి భూమయ్య, ఎల్లయ్య, లైన్ సామెల్, గైని సాయిలు, మాజీ ఉప సర్పంచ్ నాగనాథ్, సంగన్న, ప్రకాశ్, అంజయ్య, నర్సింహులు, తుకారం, సురేందర్, మల్లయ్య, లక్ష్మణ్‌నాయక్, సాయిలు, సత్తార్, మోహన్, బల్‌రాం, చిన్న విఠల్, సంజీవ్, నారాయణ, మాణిక్ ఉన్నారు.

**నారాయణఖేడ్‌లో..**

నారాయణఖేడ్, జనవరి 5: నారాయణఖేడ్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి కోటగిరి సత్యనారాయణ తండ్రి కోటగిరి విఠల్ మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నగేశ్, కల్హేర్ మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, నాయకులు మల్‌గొండ ఉన్నారు.



కల్హేర్ : బాధితులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## ప్రభుత్వ స్థలాలను రక్షించాలి

బొల్లారం, జనవరి 5 : జిన్నారం మండలం కాజీపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని 181 సర్వే నెంబర్ లో అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆం దోళన వ్యక్తం చేశారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాలను అక్రమార్కుల నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు.



కాజిపల్లిలో బండరాళ్లను తొలిగించి కబ్జా చేసిన వైనం

# కొండలను తవ్వేస్తున్నారు..

- జోరుగా మట్టి అక్రమ తవ్వకాలు
- అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

గుమ్మడిదల, జనవరి 5 : హిటాచీలతో కొం డను తొలిచి అక్రమంగా రాత్రి వేళలో మట్టి తరస్తున్నారు. జాతీయరహదారిపై దర్జాగా తరలిస్తున్న రెవెన్యూ యంత్రాంగం స్పందించిక పోవడంతో మట్టి కొండలు మాయమవుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ధనార్జనే లక్ష్యంగా మట్టి దందా చేస్తూ అక్రమవ్యాపారులపై రెవెన్యూ, మైనింగ్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన 109/47 ప్రభుత్వ సర్వే నంబర్ భూముల్లో అక్రమ మట్టి వ్యాపారులు రాత్రి వేళలో అక్రమంగా కొండలను హిటాచీ యంత్రంతో తొలిచి టిప్పర్ల సాయంతో మట్టి ని జాతీయ రహదారిపై తరలిస్తున్నారు. రెండు నెలల నుంచి ఈ అక్రమమట్టి దందా నడుస్తుండడంతో 109/47 సర్వే నంబర్‌లోని మట్టి కొండలు మాయమవుతున్నాయి. గురువారం రాత్రి గుమ్మడిదలలో కొండలను తొలి చి మట్టిని రవాణా చేస్తున్నప్పటికీ ఇటు వైపు రెవెన్యూ, మైనింగ్‌శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో రెవెన్యూ అధికారులపై స్థానికులు పలు అనుమానాలకు తావిస్తున్నా యి. రాత్రి సమయంలో మట్టిని తవ్వుతున్న హిటాచీ పగలు సమయంలో పొదలమాటున దాస్తున్నారు. తిరిగి రా త్రి సమయంలో హిటాచీకి, టిప్పర్లకు పని చెబుతున్నారు. తెల్లారే సమయానికి ఈ భూముల్లో నిర్మానుష్యంగా దర్శనమిస్తుంది. కొన్ని రోజులుగా కొండల్లో ఈ మట్టి దం దా జరుగుతుండడంతో అక్రమమట్టి వ్యాపారులు లక్షలను గడిస్తున్నారు. ప్రకృతి సంపదను దోచుకుంటున్న మట్టి వ్యాపారులపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



గుమ్మడిదల శివారులో మట్టి తవ్వకాల్లో ఏర్పడిన భారీ గుంత



రాత్రి వేళ పని చేసి.. పగలు పూట పొదల్లో దాచిన హిటాచీ యంత్రం

## 'అపూర్వ' సమ్మేళనం



అందోల్: పూర్వ విద్యార్థుల సమ్మేళంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

అందోల్, జనవరి 5 : అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకొన్నారు. గురువులను సన్మానించారు. అపూర్వ-87 సభ్యులు రాజశేఖర్ కులకర్ణి, మధుసూదన్, జియాఉద్దీన్, చాంద్ పాషా, రంగయ్య, మాణయ్య, మురళీధర్ గౌడ్, అనురాధ, వేణుమాధవి, జానకి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగంలో..**

ఝరాసంగం, జనవరి 5 : ఝరాసంగం మండల పరిధిలోని కుప్పానగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-02 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి విద్యార్థులు ఆదివారం ఒకచోట కలుసుకున్నారు. నాటి అధ్యాపకులను సన్మానించి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఉపాధ్యాయులు హనుమంత్ రావు, వీరారెడ్డి, మారుతి, మహేశ్వర్, రాజేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, సునీత, సవిత, విజయలక్ష్మి, ఈశ్వరమ్మ, పూర్వ విద్యార్థులు శశికళ, మాధురి, రుక్కమ్మ, స్వరూప, సువర్ణ, సంగీత, సతీశ్, వేణు, హనుమంత్, నరేశ్, రాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఝరాసంగం : నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

## గుమ్మడిదలలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

గుమ్మడిదల, జనవరి 5 : ప్రమాదవశాత్తు రైతుకు చెందిన గడ్డివాము దగ్ధమైన ఘటన ఆదివారం గుమ్మడిదల మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గుమ్మడిదల గ్రామపంచాయతీలోని రాంనగర్ కాలనీలో జిన్న కనకేశ్ పంటపొలంలో వెయ్యికి పైగా గడ్డిమోపులను వాముగా ఏర్పాటు చేసుకున్నారు. గడ్డివాముపైన ఉన్న విద్యుత్ తీగల్లో గాలికి షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు వచ్చాయి. దీంతో గడ్డివాముకు మంటలు అంటుకున్నాయి. దీనిని గమనించిన స్థానికులు మంటలను ఆర్పేప్రయత్నం చేయగా, మంటలు అదుపు కాలేవు. దీంతో నర్సాపూర్ ఫైర్‌ఇంజన్‌కు సమాచారం ఇచ్చారు. అంతలోనే గడ్డివాము పూర్తిగా కాలిపోయింది. విద్యుత్ సిబ్బందికి తెలియజేసి విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపు చేసింది. ఈఘటన స్థలానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈగడ్డివాము దాదాపు రూ.లక్ష విలువ చేస్తుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశా రు. ప్రమాదవశాత్తు గడ్డివాము కాలిపోవడంతో బాధితుడైన కనకేశ్‌కు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయమందించారు.



రాంనగర్ కాలనీలో మంటలను అదుపు చేస్తున్న ఫైర్‌ఇంజన్

## మేధావుల సంఘీభావ సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న రాష్ట్ర మాదిగ ఉద్యోగ సంఘాల నాయకులు

రామచంద్రపురం, జనవరి 5 : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకు తలపెట్టిన మేధావుల సంఘీభావ సభ పోస్టర్ మాదిగ ఉద్యోగుల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు మంద దేవేందర్‌తో కలిసి బీహెచ్‌ఈఎల్ ఎస్సీ ఉద్యోగు ల సంఘం అధ్యక్షుడు సురేందర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈనెల 11న ఉస్మానియా కళాశాల ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మేధావుల సదస్సుకు ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మన్న, ఎంఈఎఫ్ జాతీయ నాయకులు శాగంటి అయోధ్య, బెల్ ఉద్యోగులు నరేందర్, వినో, శ్రీకాంత్, జ్ఞానానందం, సందీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా అకోల్ -నాందేడ్‌మార్గంలో పొగమంచుతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



సంగారెడ్డి పట్టణ శివారులో కమ్ముకున్న పొగమంచులో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

సంగారెడ్డి జిల్లా ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ , జనవరి 5

## మూతబడిన పరిశ్రమలో అగ్ని ప్రమాదం

బొల్లారం జనవరి 5 : బొల్లారం పారిశ్రామిక వాడలోని ఓ మూతపడిన పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనకు కారణమైన పీఏఎల్ పరిశ్రమ ఏడాదిగా మూతపడింది. ఆదివారం మధ్యాహ్నం ఉన్నట్టుండి పరిశ్రమలో మంటలు చెలరేగాయి. స్థానికులు గమనించి పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను ఆర్పారు. పరిశ్రమలో ఎలాంటి మిషనరీస్ లేవని తెలుస్తోంది. నష్టం ఏ మేరకు జరిగిందో అంచనా వేయవలసి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# కోహీర్‌లో చలి పంజా

- గణనీయంగా పడిపోతున్న పగటి ఉష్ణోగ్రతలు
- బయటకు రావాలంటేనే జంకుతున్న జనం



చలిమంట వేసుకున్న స్థానికులు

కోహీర్, జనవరి 5 : తెలంగాణలో చలి కాలం ప్రారంభం అయ్యిందంటే ముందుగా అదిలాబాద్ జిల్లాను గుర్తు చేసుకుంటారు. ఎందుకంటే అక్కడ అడవులు, కొండలు ఉంటాయి. అందుకే అక్కడ చలి తీవ్రత అధికంగా ఉంటుంది. కానీ సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో కూడా అదిలాబాద్ జిల్లా కంటే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం కోహీర్‌లో అత్యల్పంగా 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు కావడంతో ప్రజలు చలికి గజగజా వణికిపోయారు. ఊటిని మించిన చల్లదనం ఇక్కడ ఆవిష్కృతమవుతున్నది. సముద్ర మట్టానికి 462 అడుగుల ఎత్తులో కోహీర్ ఉన్నది. దీంతో రైల్వే స్టేషన్ పేరు కూడా దక్కన్ రైల్వే స్టేషన్ అని పిలువబడుతున్నది. చలి కాలం ప్రారంభం నుంచి చలి తీవ్రత తక్కువగా ఉన్నా జనవరికి వచ్చే సరికి నిరంతరంగా పెరుగుతున్నది. తద్వారా ఉత్తరాది నుంచి వచ్చే గాలులతో మరింత చల్లదనం కనిపిస్తున్నది. పదేండ్ల కిందట 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యింది. మరోసారి శనివారం కూడా అదే అత్యల్ప ఉష్ణోగ్రత రికార్డు కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోహీర్ విద్యుత్ సబ్‌స్టేషన్, దిగ్వాల్ సబ్‌స్టేషన్ ఆవరణలో వాతావరణ కోలమాణం ఏర్పాటు చేశారు. మండలంలోని రెండు ప్రదేశాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్నాయి. కోహీర్ మండలం సముద్ర మట్టానికి ఎత్తైన ప్రదేశంలో ఉండడం, 40 వేల ఎకరాల వరకు సాగు భూమి ఉండడంతో మరింత చలి అధికమవుతున్నది.

### పెరుగుతున్న చలి తీవ్రత

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నది. ఉత్తరాది నుంచి వీస్తున్న చల్లటి గాలులతో పాటు ఇక్కడ పంట పొలాల నుంచి పొగ మంచి వస్తున్నది. ఉదయం ఐదు గంటల నుంచి ఎనిమిది గంటల వరకు మంచుతో ఆయా గ్రామాలు కమ్ముకుంటున్నాయి. సాయంత్రం ఐదు కాగానే మళ్లీ చల్లటి వాతావరణం ఏర్పడుతున్నది. దీంతో చిన్నారులు, వృద్ధులు ఇం డ్లలో నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. యువకులు చలి తీవ్రత నుంచి తట్టుకునేందుకు మంటల వద్ద సేదతీరుతున్నారు. స్వెట్టర్లు మఫ్లర్లు, టోపీలు, ధరించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. వాటిని కొనుగోలు చేయలేని నిరుపేదలు మాత్రం దవాఖానల చుట్టూ తిరగాల్సిందే.



కోహీర్‌లో కమ్ముకున్న మంచు

### పచ్చదనం ఉండడంతో..



కోహీర్ మండలంలో 40 వేల ఎకరాలకు పైగా సారవంతమైన భూమి ఉన్నది. అరటి, జామ, మామిడి, చెరుకు, అల్లం, ఆలుగడ్డ, పత్తి, తదితర పంటలను సాగు చేస్తున్నారు. జిల్లాలో ఇంతమంచి భూమి మరెక్కడా ఉండదు. పంటలతోనే చలి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది.

**-నవీన్‌కుమార్, కోహీర్ మండల వ్యవసాయాధికారి**

### తట్టుకోలేకపోతున్నాం..



కోహీర్‌లో చలి చాలా ఎక్కువగా ఉంది. వ్యవసాయ పనుల కోసం చేను వద్దకు పోవాలంటే చలికి వణుకుతున్నాం. మూడేండ్ల కిం దట ఇంతగా చలి లేకపోయేది. ప్రస్తుతం పంటలు ఎక్కువగా పండిస్తుండడంతోనే చలి పెరుగుతుందని అంటున్నారు. చలికి తట్టుకోలేక సాయంత్రం ఐదు అయ్యిందంటే రైతులందరూ ఇంటి దారి పట్టడమే. ఉదయం మా త్రం చలిమంటలు వేసుకోవడం. తప్పనిసరి అయ్యింది.

**-గణేశ్‌రెడ్డి, రైతు కోహీర్**

## డిజిటల్ వేదికపై ప్రతిభ చాటిన ఉపాధ్యాయురాలు

బొల్లారం, జనవరి 5 : బొల్లారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల హిందీ పండిట్ భార్గవి డిజిటల్ మీడియాలో సాహిత్య ప్రతిభ చాటారు. వర్ధమాన రచయితలను ఆహ్వానిస్తూ 'సాహిత్యకా గ్యాన్ బై గీతా ప్రకాశన్' నిర్వాహకులు అమెజాన్ వేదికగా రచనలను ఆహ్వానించారు. హిందీ పండిట్‌గా విశేష అనుభవంతో భార్గవి తనలోని భావ కవిత్వాన్ని ఆన్‌లైన్ ద్వారా పంచుకున్నారు. 'స్త్రీ' శీర్షికన రచించిన ఉత్తమ కవితను ఎంపిక చేసి బుక్‌లో ప్రచురించారు. ఈ క్రమంలో ఆయా రచయితలు స్వయంగా రచించి పంపిన కవితలను ఎంపిక చేసిన వాటిని నిర్వాహకులు బుక్ పబ్లిష్ చేసి అమెజాన్‌లో కొనుగోలుకు పెట్టారు. పాఠకులు, సాహితీ అభిరుచి గల ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో వీటిని నిర్ణీత ధరను పెట్టి కొనుగోలు చేసుకునేలా వెసులుబాటు కల్పించారు. కాగా సాహిత్య ప్రతిభను చాటిన హిందీ పండిట్ భార్గవిని మున్సిపల్ ప్రముఖులు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## కోహీర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక



కమిటీని సన్మానిస్తున్న నాయకులు

కోహీర్, జనవరి 5 : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అబ్రహం మాదిగ అన్నారు. వెంకటాపూర్ గ్రామంలో కోహీర్ మండల ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా బాపన్‌పల్లి రవికుమార్, ఉపాధ్యక్షుడిగా రాజు, దయానంద్, మద్రి రాజు, ప్రధాన కార్యదర్శిగా రాజేందర్, కార్యదర్శులుగా పవన్, రమేశ్, నరేశ్, నితిన్, కమిటీ సభ్యులుగా సుదీప్ కుమార్, సునీల్‌కుమార్, సందీప్, అవినాశ్, రాజు, చిన్న, శ్రీకాంత్ , చింటు, మోహన్, నర్సింహులు, ప్రేమ్‌రాజ్, మహేందర్, చిరంజీవి, రాహుల్, అబ్రహం, సురేశ్, తుల్జారామ్‌ను నియమించారు. కార్యక్రయంలో జిల్లా ఇన్‌చార్జి శివ మాదిగ, ఉపాధ్యక్షుడు జైరాజ్, సహాయ కార్యదర్శి పద్మారావు, సునీల్ కుమార్ తదితరులు పా ల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి**

జహీరాబాద్, జనవరి 5 : ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తుందని, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు, డీఏలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదని రాష్ట్ర తపస్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జహీరాబాద్ పట్టణంలో తపస్ ఆధ్వర్యంలో అసద్ గంజ్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, తపస్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శి గజ్జాడ నర్సింహారెడ్డి ఉద్యోగవిరమణ అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, ఉ పాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లు లు, డీఏలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు హ నుమంత్‌రావు, ప్రధాన కార్యదర్శి సురేశ్, జిల్లా అధ్యక్షుడు దత్తాత్రి, ప్రధాన కార్యదర్శి అడివప్ప, గౌరవ అధ్యక్షుడు గోపాల్, కార్యదర్శి తుకారం తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో ప్రతిభ కనబర్చిన ఏఈవో

జహీరాబాద్, జనవరి 5 : తెలంగాణ రాష్ట్ర జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పది, ఐదు కిలో మీటర్ల పరుగు పందెంలో జహీరాబాద్ మండలంలోని కోత్తూర్(బి) క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి కోలారా జు ప్రతిభ కనబర్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో స్టేడియంలో అరుంధతి ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 11వ తెలంగాణ రాష్ట్ర జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పది, ఐదు కిలో మీటర్ల పరుగు పందెంలో ఆయన మొదటి స్థానంలో నిలిచి విజయం సాధించారు. అనంతరం నిర్వహకులు ప్రశంసాపత్రం, ట్రోఫీని అందజేశారు. ఆథ్లెటిక్ పరుగు పందెంలో ప్రతిభ కనబర్చిన ఏఈవో కోలారాజును వ్యవసాయాధికారులు అభినందించారు.

## ఖోఖో రిజిస్ట్రేషన్ జాబితాలను అందజేయాలి

చౌటకూర్, జనవరి 5 : ఉమ్మడి మెదక్ జిల్లా లో మండలాల వారీగా ఖోఖో రిజిస్ట్రేషన్ చేసుకున్న డాక్యుమెంట్లను అడ్‌హక్ కమిటీకి అందజేయాలని ఖోఖో ఉమ్మడి మెదక్ జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ వై.మహేందర్‌రావు తెలిపారు. ఈ నెల 7వ తేదీలోగా మండలాలు, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో రిజిస్ట్రేషన్ చేయించిన క్లబ్‌లు, సొసైటీల డాక్యుమెంట్లను ఖోఖో అడహక్ కమిటీ సభ్యుడు, చేగుంట మండలం వడియారం పాఠశాల పీడీ ఎస్.నాగరాజుకు అందజేయాలని ఆయన సూచించారు. ఈ జాబితాను అనుసరించి ఉమ్మడి మెదక్ జిల్లా ఎన్నికలను ఖోఖో రాష్ట్ర అసోసియేషన్ నిర్వహిస్తుందన్నారు. వివరాలకు 986654656 3 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.